

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 201 బుధవారం 22 జూలై 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం

- యథావిధిగా సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదు: భారత్
- పాక్ ఉగ్రవాదానికి స్వస్తి పలకాల్సిందే
- అప్పటి వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేస్తాం
- మరోసారి స్పష్టం చేసిన భారత్

# గ్లోబల్ మార్కెట్ వైపు అడుగులు

- ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు
- దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదుర్చుకున్న మరో ఒప్పందం సాకారం
- ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
- సీఎం చంద్రబాబుతో యూఏఈ మంత్రి భేటీ



**అమరావతి**

ఏపీ పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్ వైపు అడుగులు వేస్తున్నాయి. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన వేదికగా జరిగిన అంతర్జాతీయ చర్చలు ఇప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులుగా మారుతున్నాయి. రాష్ట్రాన్ని అంతర్జాతీయ ఆహార శుద్ధి హబ్‌గా మార్చే దిశగా ప్రతిష్ఠాత్మకమైన యూఏఈ ఫుడ్ క్లస్టర్ ప్రాజెక్ట్ రాష్ట్రంలో సాకారమవుతోంది. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదుర్చుకున్న మరో ప్రతిష్ఠాత్మక ఒప్పందం సాకారమైంది. ఆంధ్రప్రదేశ్?లో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సచివాలయంలో - మిగతా3లో



2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే

## 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది

- జలవనరుల శాఖపై సచివాలయంలో మంత్రి నిమ్మల శ్వేతపత్రం విడుదల
- ముఖ్యమైన ప్రాజెక్టుల స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- 2028కి 36 ప్రధాన ప్రాజెక్ట్‌లను పూర్తి చేస్తామని ప్రకటన

2లో

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి



- ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచన
- విద్యార్థుల గొంతును అణచివేయడాన్ని సమర్థించను
- శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని వ్యాఖ్య
- సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని హితవు
- ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగా ఉంటుందని వెల్లడి
- నిరసనలు హద్దులు దాటొద్దు

## బ్రిటన్‌లో నూతన శకం

- తొలి ఏఐ మంత్రిగా కనిష్క నారాయణ్
- నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ కేబినెట్లో ఇద్దరు భారత సంతతికి చోటు
- కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీకి మంత్రివర్గంలో చోటు



# ఢిల్లీలో ఉద్రిక్తత

- ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..
- రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్



## మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

- విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ధర్నా
- మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ధర్నా
- విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీకి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్

# విద్యార్థుల వెంటే ప్రభుత్వం

- నీట్ పేపర్ లీక్ దోషులపై కఠిన చర్యలు
- ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశం
- మంగళ్ మిలన్' పేరుతో ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ భేటీ
- నీట్ పేపర్ లీక్ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని ప్రధాని సూచన





## ఉపరాష్ట్రపతితో రాష్ట్ర మంత్రుల భేటీ

**న్యూఢిల్లీ**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పలువురి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగానే కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం అభివద్ధి, రైతుల సంక్షేమం, పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, మార్కెటింగ్ సదుపాయాల బలోపేతం, రైతుల ఆదాయాన్ని పెంచే చర్యలు గురించి చర్చించారు.

# సాంకేతిక పోలీసింగ్‌తో దేశానికే ఏపీ ఆదర్శం

- నేరం ఆధునికమైతే.. పోలీస్ అంతకంటే ఆధునికం కావాలి
- ఫ్యూచర్--రెడీ ఏపీ పోలీస్ రిట్రీట్‌లో హోం మంత్రి అనిత
- అత్యాధునిక పోలీసింగ్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యం: డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా



**అమరావతి**

నేరాల స్వరూపం రోజురోజుకు సాంకేతికత ఆధారంగా మారుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ పోలీసింగ్ కూడా అంతకంటే ఆధునికంగా, వేగవంతంగా, ప్రజాకేంద్రీకతంగా రూపాంతరం చెందాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలోని డా. బిఆర్ అంబేద్కర్ కళా వేదిక లో నిర్వహించిన రిట్రీట్‌లో హోం మంత్రి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఉన్నత పోలీసు అధికారు లను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. 2001లో అప్పటి ముఖ్యమం త్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పోలీసు సంస్కరణల రిట్రీట్ సంప్రదాయాన్ని 25 సంవత్సరాల అనంతరం అదే దూరదష్టి, అదే సంస్కరణల స్ఫూర్తితో పునరుద్ధరించడం చారిత్రాత్మకమని హోంమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ సవాళ్లను ముందుగానే అంచనా వేసి పోలీసు వ్యవస్థను సిద్ధం చేయడమే ఈ రిట్రీట్ ప్రధాన లక్ష్యమని వివరించారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్‌రాజకీయాలు, వామపక్ష తీవ్రవాదం, మతకలహాలను గణనీయంగా అదుపులోకి తీసుకురాగలిగామని పేర్కొన్న హోంమంత్రి, ప్రస్తుతం సైబర్ నేరాలు, రౌడీయిజం, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆధునిక నేరాలను ఎదుర్కోవడానికి పోలీసులు కూడా అత్యాధునిక సాంకేతిక - మిగతా3లో

# సిదిరిని భయపెడుతున్న కేసులు

**శ్రీకాకుళం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో శ్రీకాకుళం జిల్లా మరోసారి చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన కీలక నాయకుల చుట్టూ వరుసగా వివాదాలు నెలకొంటుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే జిల్లాలో పలువురు ప్రముఖ నేతలు వివిధ కారణాలతో వార్తల్లో నిలిచిన నేపథ్యంలో, ఇప్పుడు మాజీ మంత్రి సీదరి అప్పలరాజు పేరు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆయనపై నమోదైన కేసు, అరెస్టు జరిగే అవకాశాలపై జరుగుతున్న ప్రచారం జిల్లాలో రాజకీయ చర్చలకు దారితీస్తోంది. గతంలో పార్టీ తరఫున దూకుడుగా స్పందిస్తూ అధికార పక్షంపై విమర్శలు చేసిన నాయకుల్లో సీదరి అప్పలరాజు ఒకరు. జిల్లాలో పార్టీ తరఫున బలమైన స్వరం వినిపించే నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. అయితే ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం వ్యవహారం ఆయనను ఇబ్బందుల్లోకి నెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో ఆయన కుమారుడు ఆరవ్ వర్మ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, వేగంగా బైక్ నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటన అనంతరం ఆరవ్ వర్మను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో మాజీ మంత్రి పాత్రపై కూడా పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా ప్రమాదానికి సంబంధించిన ఆధారాలను ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందనే అనుమానాలపై పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మాజీ మంత్రిపై కూడా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ప్రచారం సాగుతోంది. భారతీయ న్యాయ సంహిత లోని 61(2), 238, 240, 242, 249, 49 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు



వార్తలు వెలువడుతున్నాయి. ఈ కేసు ఆధారంగా తదుపరి చర్యలు ఏముంటాయన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీ మంత్రి అరెస్టు జరిగే అవకాశముందంటూ పలాస ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటివరకు పోలీసులు అధికారికంగా అలాంటి ప్రకటన చేయలేదు. మరోవైపు సీదరి అప్పలరాజు కూడా ఈ ఘటనపై బహిరంగంగా స్పందించలేదు. ఆయన మౌనం కూడా ఈ వ్యవహారంపై మరిన్ని చర్చలకు కారణమవుతోంది. సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఆయన న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. కేసు పురోగతిని దృష్టిలో పెట్టుకుని తదుపరి న్యాయపరమైన చర్యలపై చర్చిస్తున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అదే సమయంలో పోలీసు అధికారులు కూడా ఈ కేసును అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నట్లు సమాచారం. శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికే పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు వివిధ కారణాలతో వార్తల్లో నిలిచిన పరిస్థితుల్లో, ఇప్పుడు మాజీ మంత్రి చుట్టూ నెలకొన్న ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వార్తల్లో నిలిచిన పరిస్థితుల్లో, ఇప్పుడు మాజీ మంత్రి చుట్టూ నెలకొన్న ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# లోకల్ బాడీ ఎన్నికల్లో జనసేన లొల్లి

**గుంటూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పోటీపై ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన వ్యాఖ్యలు కూటమిలో అగ్గి రాజేస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన, టీడీపీ నేతల మధ్య సీట్ల పంచాయతీకి దారితీసే అవకాశం ఉంది. అయితే టీడీపీ క్యాడర్ స్పందించి ఎలాంటి ప్రకటనలు చేయకుండా పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రాబోయే ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలోని ఏ పార్టీ ఎన్నెన్ని స్థానాల్లో పోటీ చేస్తుందనే అంశంపై టీడీపీ నాయకులెవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ అధినేతల చంద్రబాబు క్యాడర్‌ను ఆదేశించారు. పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు శనివారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, అనవసర చర్చలకు అవకాశం ఇచ్చేలా ఏ ఒక్కరూ వ్యవహరించవద్దని హెచ్చరించారు. కూటమి భాగస్వామ్య పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య విభేదాలు సృష్టించడానికి గొడ్డలి పార్టీ వైసీపీ కాచుకుని కూర్చుందని, ఈ విషయాన్ని టీడీపీ నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు. ఎన్నికల కార్యాచరణను మరింత బలోపేతం చేసేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలతో వచ్చే నెల మొదటి లేదా రెండో వారంలో ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహిస్తామని చంద్రబాబు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల సీట్ల సర్దుబాటు గురించి టీడీపీ నేతలు చర్చించవద్దని, పోటీ చేసే స్థానాలపై ఎలాంటి ప్రకటనలు చేయవద్దని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ అంశాన్ని కూటమి పార్టీల అగ్రనాయకత్వం సరైన సమయంలో చర్చించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంపైనే ఫోకస్ చేయాలని సూచించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి అద్భుత ఫలితాలు సాధించేలా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల గుంటూరులో కీలక



వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేనకు బలం ఉన్న ప్రతి చోటా తాము తప్పకుండా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశంతో అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసైనికులు వెనక్కి తగ్గారని గుర్తుచేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని, క్షేత్రస్థాయిలో బలాబలాలు చూసుకుని సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి జన సైనికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆనాటి సార్వత్రిక ఎన్నికల ఫార్ములా స్థానిక ఎన్నికలకు వర్తించదని, ఈసారి సీట్ల విషయంలో తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పార్టీ కోసం మొదటి నుండి కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు పోటీ చేసేందుకు జనసేనలో తగిన ప్రాధాన్యత, అవకాశాలు కల్పిస్తామన్నారు. కూటమిలోని మిత్రపక్షాలతో తగిన సమన్వయం చేసుకుంటూనే, జనసేన శ్రేణులంతా ఎన్నికలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రకటనతో కూటమిలో సీట్ల సర్దుబాటుపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. శ్రేణులంతా ఎన్నికలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రకటనతో కూటమిలో సీట్ల సర్దుబాటుపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.

# స్వర్ణగ్రామాలుగా మార్పు

**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు స్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థకు ఇప్పుడు కొత్త గుర్తింపు తీసుకురావాలని కూటమి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇప్పటికే ఈ కార్యాలయాల పేర్లను మార్చిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ మార్పు ప్రజల్లో స్పష్టంగా కనిపించేలా రాష్ట్రవ్యాప్తంగా కొత్త నేమ్‌బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో ఇకపై “సచివాలయం” అనే పేరుకు బదులుగా “స్వర్ణ గ్రామం” “స్వర్ణ వార్డు” పేర్లు అధికారికంగా మరింత ప్రాధాన్యం పొందనున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019 అక్టోబర్ 2న ప్రారంభించింది. ఆ తర్వాత ఈ వ్యవస్థ ద్వారా పలు ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. అయితే 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థపై సమగ్రంగా అధ్యయనం చేసిన అనంతరం పేర్లలో మార్పు తీసుకొచ్చింది. అధికారిక రికార్డుల్లో కొత్త పేర్లు అమల్లోకి వచ్చినప్పటికీ, ప్రజల్లో మాత్రం ఇప్పటికీ చాలా మంది వాటిని సచివాలయాలుగానే పిలుస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం కొత్త చర్యలకు శ్రీకారం చుట్టిందిరాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 15 వేలకుపైగా కార్యాలయాల వద్ద ఒకే నమూనాలో కొత్త నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బోర్డుల రూపకల్పన, పరిమాణం, నాణ్యత



విషయంలో కూడా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఆరు మిల్లీమీటర్ల అక్రిలిక్ షీట్‌తో పాటు 38 అడుగుల ఏసీపీ ( బోర్డులను తయారు చేయాలని నిర్ణయించింది. ఈ బోర్డుల తయారీ, సరఫరా బాధ్యతలను గుంటూరు జిల్లా తాడేపల్లి లోని నెక్ఫోరా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు టెండర్ ప్రక్రియ ద్వారా అప్పగించింది. బోర్డుల తయారీ పూర్తయ్యే కొద్దీ వాటిని వేగంగా సంబంధిత కార్యాలయాలకు చేరవేసి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ మొత్తం ప్రక్రియను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని సూచించింది. అలాగే మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మున్సిపల్ కమిషనర్లు (, సంబంధిత శాఖల అధికారులు బోర్డులను స్వీకరించి ప్రతి కార్యాలయం వద్ద సక్రమంగా అమర్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. బోర్డులు ఎలాంటి నష్టం లేకుండా అందాయని నిర్ధారించిన తర్వాత అధికారుల సంతకం, కార్యాలయ ముద్రతో వాటిని నమోదు చేయాలని కూడా స్పష్టం చేసింది. అంతేకాకుండా బోర్డుల వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేసి, జిల్లా కోఆర్డినేటర్లు మొత్తం ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసింది. రాజకీయంగా కూడా ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. గతంలో సచివాలయ భవనాల రంగులు ఒక రాజకీయ పార్టీని గుర్తు చేసేలా ఉన్నాయని విమర్శలు వచ్చాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భవనాలకు రాజకీయ పార్టీలను ప్రతిబింబించే రంగులు ఉండకూడదనే విధానాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇప్పుడు కొత్త పేర్లతో పెద్ద నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల్లో కొత్త గుర్తింపును బలపరచాలని భావిస్తోంది. మరోవైపు, ఈ వ్యవస్థను ప్రారంభించింది తమ ప్రభుత్వమే కాబట్టి పేర్లు మారినా ప్రజలు దాని ఆరంభాన్ని గుర్తుంచుకుంటారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఈ అంశం పరిపాలనతో పాటు రాజకీయ చర్చలకు కూడా కేంద్రబిందువుగా మారింది. తమ ప్రభుత్వమే కాబట్టి పేర్లు మారినా ప్రజలు దాని ఆరంభాన్ని గుర్తుంచుకుంటారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఈ అంశం పరిపాలనతో పాటు రాజకీయ చర్చలకు కూడా

## గ్లోబల్ మార్కెట్ వైపు అడుగులు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం ప్రత్యేకంగా భేటీ అయింది. ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై సీఎంతో యుఏఈ ప్రతినిధుల బృందం చర్చించారు.

నేరుగా అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి: ఈ ఏడాది సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసింది. తాజాగా జరిగిన చర్చలతో ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చాయి. ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్) రంగంలో రాష్ట్రవ్యాప్తంగా బలమైన వాల్యూ చైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య అధికారిక భాగస్వామ్యం కుదిరింది. రాష్ట్రంలో విస్తారంగా పండే మామిడి, అరటి, కోకో సహా వివిధ రకాల నాణ్యమైన ఉద్యానవన పంటలను గల్ఫ్ దేశాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు నేరుగా ఎగుమతి చేసేలా ఈ వ్యాల్యూ చైన్‌ను నిర్మిస్తారు.

దీనివల్ల అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడమే కాకుండా, స్థానిక రైతులకు అంతర్జాతీయ స్థాయిలో గిట్టుబాటు ధర లభిస్తుంది. అలాగే ఆహార శుద్ధి రంగంలో రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో యూఏఈ దేశ ప్రతినిధులతో పాటు ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల విభాగం, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఈడీబీ) ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం రాష్ట్ర వ్యవసాయ, పారిశ్రామిక రంగానికి కొత్త ఊపును ఇస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది

గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.24,611 కోట్లు ఖర్చు చేయగా అందులో రూ.12,484 కోట్లు రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 36 ప్రధాన ప్రాజెక్టులను రూ.35,555 కోట్లతో 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను మంత్రి వివరించారు. తెలుగుదేశం పార్టీకి ముందు తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత అన్నట్లుగా రాష్ట్ర ఇరిగేషన్ రంగాన్ని చూడాలని మంత్రి అన్నారు. విధ్వంసమైన జలవనరుల రంగాన్ని రెండేళ్లలో గాడిలో పెట్టి ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించుకుని ముందుకెళ్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం 2021కల్లా పూర్తయ్యేదని గుర్తు చేశారు. జగన్ ఒక్క చాన్స్ అంటూ వచ్చి డయాఫ్రమ్ వాల్ ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. గత 2 ఏళ్లలో రూ.1050 కోట్లు ఖర్చు చేసి జులై 2026 నాటికి పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటి సరఫరా లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు.

పూర్తికాని వెలుగొండను జాతికి అంకితం చేసిన ఘనత జగన్?కే దక్కుతుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో గొడ్డకి పార్టీ రూ.981 కోట్లు వెలుగొండకు వెచ్చిస్తే గత రెండేళ్లలో రూ.1108.12 కోట్లు ఖర్చు చేశామని స్పష్టం చేశారు. రూ.3,870 కోట్లతో హంద్రీనీవా 2 దశల పనులు 100 రోజుల్లో పూర్తి చేశామని వెల్లడించారు. జలవనరుల శాఖపై సచివాలయంలో మంత్రి శ్వేతపత్రం విడుదల చేశారు. ముఖ్యమైన ప్రాజెక్టులు 2024నాటి పరిస్థితులు తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

“ఐదేళ్ల వైఎస్సార్సీపీ విధ్వంస పాలనతో చాలా నష్టపోయాం. ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థలు మళ్లీ దారిలోకి వస్తున్నాయి. 2014-2019 మధ్య పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగాయి. పోలవరం ప్రాజెక్టు 72 శాతం పనులు పూర్తి చేశాం. మరో ఐదేళ్లు పాలన కొనసాగి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ విధ్వంసంతో పాలన మొదలుపెట్టారు.” -నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రి

ఎవరెంత హెచ్చరించినా ఖాతరు చేయలేదు: పోలవరం ప్రాజెక్టుకు భూములిచ్చిన నిర్వాసితులు మోసానికి గురయ్యారని పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గొడ్డలి పార్టీ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పోలవరం ప్రాజెక్టుకు, నిర్వాసితులకు కూడా ఖర్చు పెట్టకుండా దారి మళ్లించారని ఆరోపించారు. నిర్వాసితులను ఏనాడు పట్టించుకోని వైఎస్సార్సీపీకి ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు.

ఏజెన్సీలు, కాంట్రాక్టులు రద్దు చేయవద్దని చెప్పినా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఎవరెంత హెచ్చరించినా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఖాతరు చేయలేదని మంత్రి నిమ్మల అన్నారు. 17 నెలల పాటు ఏజెన్సీ, అధికారులు లేకుండా రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వం తప్పిదం చేసిందని 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రంవాల్ దెబ్బతిందని నిపుణులు చెప్పారని తెలిపారు. 17 నెలలపాటు కాలయాపన చేయడమే తప్పిదమని నాడు చెప్పారని ఇంకా ఇది ప్రకృతి తప్పిదం కాదని మానవ తప్పిదమని నాటి ప్రభుత్వానికి నిపుణులు రిపోర్టు ఇచ్చారని వెల్లడించారు.

## సాంకేతిక పోలీసింగ్‌తో దేశానికే ఏపీ ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 112 అత్యవసర స్పందన వ్యవస్థ ద్వారా స్పందన సమయాన్ని గణనీయంగా తగ్గించామని, పోలీసింగ్‌లో 'గోల్డెన్ టైమ్' అత్యంత కీలకమని హోంమంత్రి పేర్కొన్నారు. వేగవంతమైన స్పందన వల్ల నేరస్థులను త్వరగా అదుపులోకి తీసుకురావడంతో పాటు బాధితుల్లో భరోసా పెరుగుతుందని అన్నారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. రాబోయే 20 సంవత్సరాల సవాళ్లను ఎదుర్కొనే అత్యాధునిక పోలీసింగ్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమన్నారు. మారుతున్న నేరాల స్వరూపాన్ని దష్టిలో పెట్టుకుని 10 కీలక అంశాలతో కూడిన భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు వెల్లడించారు. సాంప్రదాయ పోలీసింగ్‌కు బదులుగా డిజిటల్, టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాల సాధన కోసం 0--3 సంవత్సరాలు (స్వల్పకాలిక), 3--7 సంవత్సరాలు (మధ్యకాలిక), 7--20 సంవత్సరాలు (దీర్ఘకాలిక) దశలవారీ కార్యాచరణ ప్రణాళికతో ఏపీ పోలీస్ శాఖ ముందుకు సాగుతుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

## క్రెడిట్ కోసం కమలం...



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలోపేతం కావడానికి ప్రయత్నాలు ఎన్నికలకు మూడేళ్ల ముందు ప్రారంభించినట్లు కనిపిస్తుంది. ఇప్పటి వరకూ కొంత ఆలోచన చేస్తూ.. తన పార్టీ కార్యక్రమాలకే పరిమితమవుతున్న నేతలు ఇకపై రాష్ట్రాభివృద్ధిలో తమ పాత్రపైనా జనంలో చైతన్యం తెచ్చేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించిందని అనుకోవాల్సి ఉంటుంది. అందుకే ఇటీవల బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ నేతృత్వంలో పోలవరం పర్యటనకు బయలుదేరి వెళ్లారరు. పోలవరం ప్రాజెక్టు పూర్తవుతున్న దశలో జాతీయ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చింది కేంద్రలో అధికారంలో ఉన్న బీజేపీ అన్న విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. అందుకే తాజాగా జరిగిన పార్టీ సమావేశంలోనూ బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ కీలక వ్యాఖ్యలు రాజకీయంగా హాట్ టాపిక్ అయ్యాయి. పోలవరంపై క్రెడిట్ తీసుకోవడంలో విఫలమయ్యామని మాధవ్ అన్నారు. అమరావతికి నిధులు, సీమకు ప్రాజెక్టులు ఇచ్చినా చెప్పుకోలేకపోయామని అనడం వారు ఇకపై కేంద్ర నిధుల ప్రస్తావన పదే పదే ప్రచారం చేస్తూ పార్టీ బలోపేతానికి ప్రయత్నం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రజల ముందు తలెత్తుకుని చెప్పుకోవాల్సిన నేతలు, ఇన్నాళ్లూ మౌనంగా ఉండటం వల్ల నష్టపోయామని బీజేపీ రాష్ట్ర నేతలు గుర్తించారు. కూటమిలో ఉంటూనే రాష్ట్రాభివృద్ధిలో తమ పాత్రను తెలియ చేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే గెలిచే శక్తి ఉండాలి . సీట్లు అడగడం ముఖ్యం కాదు గెలవగలమన్న నమ్మకం పార్టీ నాయకత్వానికి కల్పించాలి. పార్టీకి ఇప్పుడే మళ్లీ మంచి వాతావరణం ఉందని, మరో స్టెప్ ఎక్కాలని భావిస్తున్నారు. కూటమిలో కార్యకర్తలకు అన్యాయం జరిగితే పార్టీ అండగా ఉంటుందని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అలాగే ఇకపై యాచించడం అంటూ ఏమీ ఉండకుండా శాసించే స్థాయికి ఎదగాలని, మనకు అవతలి వారి అవసరం ఎంత ఉందో.. దానికి రెట్టింపు అవసరం మనతో వారికీ ఉందని బీజేపీ నేతలు నేటికీ గుర్తించి ఇక కార్యాచరణకు సిద్ధమయ్యారు. అందుకే ఇక వరస సమావేశాలు నిర్వహించడమే కాకుండా కేంద్ర నాయకులను కూడా రాష్ట్రానికి రప్పించి పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని పార్టీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

నిర్వహించడమే కాకుండా కేంద్ర నాయకులను కూడా రాష్ట్రానికి రప్పించి పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని పార్టీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

**- మీ సంకల్పానికి నాయకత్వానికి మీ వెంట ఉంటాం**
**- వైసిపి నాయకులు కడియాల లక్ష్మీనారాయణ**



పులివెందుల కదిలించే వార్త జూలై 21
వైసీపీ గెలుపును లక్ష్యంగా చేసుకుని పనిచేయాలనే మీ సంకల్పానికి అనుగుణంగా, స్థానిక నాయకత్వం మరియు క్యాడర్ సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లడం ఎంతో ముఖ్యం అని,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఒక సైనికుడిలా పని చేస్తానని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి తో వైకాపా నాయకులు కడియాల లక్ష్మి నారాయణ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి నివాసంలో కడియాల లక్ష్మి నారాయణ తోటి వైసిపి నాయకులతో మర్యాదపూర్వకంగా కలవగా ఎంపీ అవినాష్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డితో లక్ష్మి నారాయణ మాట్లాడుతూ 109 వ బూత్ కి సంబంధించిన ఓటింగ్ పర్సంటేజ్ 86.10% పూర్తి అయ్యిందని తెలియజేశారు. అదేవిధంగాపలు సమస్యలపై చర్చి వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, లబ్ధిదారులకు అందిన ఆర్థిక సహాయాన్ని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని,బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను పటిష్టం చేసి, ఓటర్లను సమన్వయం చేసుకోవాలని,ప్రజల పక్షాన నిలబడి, అధికార పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సూచిస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అనిప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ రైటర్ల జీవో 396ను రద్దు చేయాలని ఎంపీకి వినతి

**- డాక్యుమెంట్ రైటర్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటా**
**- ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి**






పులివెందుల కదిరికి వార్త జూలై 21
రిజిస్ట్రేషన్ శాఖలో ప్రతిపాదించిన ప్రైవేటీకరణ, పీపీపీ విధానం మరియు ఆర్ఎస్కే కేంద్రాల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తూ జీవో నెంబర్ 396ను తక్షణమే రద్దు చేయాలని పులివెందుల డాక్యుమెంట్ రైటర్స్ డిమాండ్ చేశారు.మంగళవారం పులివెందులలోని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్వగృహంలో ప్రజా దర్బార్ నిర్వహించగా డాక్యుమెంట్ రైటర్స్ అందరూ కలిసి ఆయనను కలిశారు.ఈ సందర్భంగా తమ సమస్యలు,ఆందోళనలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీకి సమర్పించారు.?ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్లు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాల వల్ల తమ జీవనోపాధి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి భంగం కలిగించేలా ఎలాంటి నిర్ణయాలు తీసుకోకూడదని, తమ పక్షాన నిలబడి పార్లమెంట్ తదితర వేదికలపై పోరాడాలని ఎంపీ అవినాష్ రెడ్డిని కోరారు. డాక్యుమెంట్ రైటర్ల విజ్ఞప్తిపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ విషయాన్ని ఉన్నతాధికారులు మరియు సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తానని తెలిపారు.డాక్యుమెంట్ రైటర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా,న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ విరూపాక్షి బసవరాజు,డి.సి.వి.ప్రసాద్, ఒంటెద్దు రామాంజనేయ రెడ్డి,భార్గవ,ఒంటెద్దు శివ రామలింగారెడ్డి,వీజీ వలి, నరేష్,అమీర్ భాష, రియాజు,విజయ్,రఫీ,వంశీ, సలీం,రాజశేఖర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం- వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

**- రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వ మరో ముందడుగు!**
**- మారెడ్డి జోగిరెడ్డి అజ్జుగుట్టు రఘునాథరెడ్డి**






సింహాద్రిపురం కదిలించే వార్త జులై 21 పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం సింహాద్రిపురం మండలంలోని ముసల్రెడ్డిపల్లె గ్రామంలో రైతులకు కందుల విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వెంపల్లె టీడీపీ ఇన్చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పాల్గొని రైతులకు కందుల విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జోగిరెడ్డి, అజ్జుగుట్టు రఘునాథరెడ్డి మాట్లాడుతూ,లి రైతు సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏవో రామాంజులరెడ్డి, ఏఈవో అభిలాష్రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 'సర్ కార్యక్రమంపై సమీక్షా సమావేశం

**- ప్రతి బి.ఎల్.ఓ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి**
**- మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, కమిషనర్ తనూజ**





పులివెందుల కదిలించే వార్త జులై 21
పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ / ప్రత్యేక సమగ్ర సర్వే) కార్యక్రమంపై మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య,మున్సిపల్ కమిషనర్ తనూజ కలిసి ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడూతూ ప్రతి బి.ఎల్.ఓ తమకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రక్రియ అంతటా ఎటువంటి తప్పులు,పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.?ఈ సమావేశంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి ముని కుమార్తో పాటు ఇతర మున్సిపల్ సిబ్బంది, బి.ఎల్.ఓలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:

**- మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన పోస్టర్లను విడుదల చేసినఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**




పులివెందుల కదిలించే వార్త జులై 21
పులివెందులలోని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి నివాసం వద్ద మంగళవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, నేటి యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా, కుటుంబాలు మరియు సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.మత్తులో యువత... ఆందోళనలో దేశ భవిత" అనే నినాదంతో రూపొందించిన అవగాహన పోస్టర్లను విడుదల చేసిన ఆయన, మాదక ద్రవ్యాల నివారణకు విస్తృత ప్రచారం అవసరమని, యువతను సన్మార్గంలో నడిపించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని పేర్కొంటూ, ఈ దిశగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా
## వాహనదారులకు ప్రమాదకరంగా మారిన కంపచెట్లు



పులివెందుల కదిలించే వార్త జులై 21
పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుంచి పెట్రోల్ బంక్ వరకు ఉన్న ప్రధాన రహదారి మధ్య డివైడర్లలో నాటిన పూల మొక్కల మధ్య గత కొంతకాలంగా కంపచెట్లు విపరీతంగా పెరిగాయి. ఈ కంపచెట్లు రోడ్డుపైకి విస్తరించి ఉండటంతో వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. అదేవిధంగా, ఈ మార్గంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రయాణించే సమయంలో కంపచెట్ల కొమ్మలు ముఖాలకు, కళ్లకు తగిలే ప్రమాదం ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఈ రహదారిపై వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో, డివైడర్లలో పెరిగిన కంపచెట్లను వెంటనే తొలగించి, పనిచేయని వీధి దీపాలను మరమ్మతు చేసి వెలిగేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణానికి చేయూత

**- రామతులశమ్మ జ్ఞాపకార్థం రూ.50 వేల విరాళం**



పులివెందుల కదిలించే వార్త జులై 21
పులివెందుల పట్టణంలోని ప్రముఖ రామతులశమ్మ చిన్న పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవీంద్ర రెడ్డి తన తల్లి స్వర్గీయ రామతులశమ్మ జ్ఞాపకార్థం స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం కోసం రూ.50,000/- (యాభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.మంగళవారం ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర రెడ్డి ఈ విరాళాన్ని సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. తన తల్లి రామతులశమ్మ జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలుపుకునేందుకు ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే భవిష్యత్తులో అవసరమైన మేరకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, నూతన మూడు అంతస్తుల భవన నిర్మాణంలో భాగంగా సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి సహకరిస్తుండటం హర్షణీయమన్నారు. డాక్టర్ రవీంద్ర రెడ్డి అందించిన విరాళం భవన నిర్మాణ పనులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.నిర్మాణంలో ఉన్న ఈ భవనంలో భవిష్యత్తులో నేత్రదాన సేకరణ కేంద్రం, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు ఉచిత శిక్షణా కేంద్రం, యువత మరియు మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు డాక్టర్ రవీంద్ర రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతను అభినందించారు. "సమాజ సేవకు అందించిన ప్రతి విరాళం భవిష్యత్ తరాలకు ఆశాకిరణంగా నిలుస్తుంది" అని సేవాసమితి ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు సురేష్, రాఘవేంద్ర రెడ్డి, రాజు,చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష వివాదంపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె(కదిలించే వార్త)జులై 21:
నీట్ పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీ, పరీక్షల రద్దు వంటి పరిణామాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ శాఖల్లో చోటుచేసుకున్న ప్రమాదాలు, అవినీతి ఆరోపణలు, పరిపాలనా వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ గతంలో పలువురు కేంద్ర మంత్రులు రాజీనామా చేసిన సందర్భాలను గుర్తు చేశారు.ఆయన ఉదాహరణగా పేర్కొన్నవాటిలో 1956లో అరియలూరు రైలు ప్రమాదం అనంతరం రైల్వే మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి, 1958లో ముంద్రా కుంభకోణం నేపథ్యంలో ఆర్థిక మంత్రి టీ.టి. కృష్ణమాచారి, 1962లో భారత్--చైనా యుద్ధ వైఫల్యాల అనంతరం రక్షణ మంత్రి వి.కె. కృష్ణ మీనన్, 1987లో రక్షణ శాఖ అవినీతి ఆరోపణల నేపథ్యంలో వి.పి. సింగ్, 2008లో ముంబై ఉగ్రదాడుల అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి శివరాజ్ పాటిల్, 2013లో రైల్వే శాఖ అవినీతి ఆరోపణల నేపథ్యంలో పవన్ కుమార్ బన్సల్, అదే ఏడాది బొగ్గు గనుల వ్యవహారంలో న్యాయశాఖ మంత్రి అశ్విని కుమార్, 2021లో కోవిడ్ నిర్వహణపై వచ్చిన విమర్శల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ రాజీనామాలు చేసిన విషయాలను ప్రస్తావించారు.అదే విధంగా నీట్ పరీక్ష పత్రాల లీకేజీ, పరీక్షల రద్దు వంటి అంశాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని తులసి రెడ్డి కోరారు. ఒకవేళ ఆయన రాజీనామా చేయకపోతే, ప్రధానమంత్రి ఆయనను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# పంటల బీమా గడువు జులై 24 వరకు పొడిగింపు.

- మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి





పులివెందుల రురల్ కదిలించే వార్త జులై 21

మండల వ్యవసాయ అధికారి ఇ. కొత్తపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పంటల బీమా రైతులకు ధీమా అని తెలిపారు.ఈ ఖరీఫ్ సీజన్ లో పంటల భీమా కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలు ను ప్రకటించింది అని తెలిపారు. 2026 ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకొనుటకు అనుమతి(నోటిఫైడ్) పొందిన పంటలకు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని రైతులను కోరారు. ఈ సీజన్ లో రైతులే ప్రీమియం అమౌంట్ ను మీ సేవ కేంద్రం లో కాని, గ్రామ సచివాలయం లో కానీ కట్టాలన్నారు. పంటల బీమా ను రెండు కేటగిరీలుగా విభజించారు అని తెలిపారు 1. దిగుబడి ఆధారిత బీమా పథకం 2. వాతావరణ ఆధారిత బీమా పథకము ఆర్ డబ్ల్యూ బి సి ఐ ఎస్ దిగుబడి ఆధారిత బీమా పథకం కింద కేటాయించిన పంటలు వరి,, జొన్న,, కంది, మినుము, , పసుపు, ఉల్లి పంటలకు జులై 31 తేదీ లోపల పంటల బీమా ప్రీమియం డబ్బులు కట్టాలన్నారు. వరికి ఎకరానికి రూ 85, జొన్నకు రూ38, కందికి రూ36, మినుముకు రూ 38, ఉల్లికి రూ91, పసుపు కు రూ 182 ప్రీమియం అమౌంటును రైతులు ఫ్యూచర్ జనరల్ సెంట్రల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వాతావరణ ఆధారిత భీమా పథకం కింద కేటాయించిన పంటలు వేరుశనగ, పత్తి, అరటి, టమోటా, చీని,నిమ్మ పంటలకు జూలై 24 వ తేదీ లోపల పంటల బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వేరుశనగకు ఎకరానికి 562 రూ, ప్రత్తికి ఎకరానికి 2023 రూ, అరటి కి ఎకరానికి 3061 రూ, చీని,నిమ్మకు ఎకరానికి 2782 రూ లను రైతులు ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పేరుమీద బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతుల ఇన్సూరెన్స్ ప్రీమియం అమౌంటును సంబంధిత బ్యాంకు లే ఇన్సూరెన్స్ కంపెనీకి జమ చేస్తారని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందని (అశీఅ శ్రీఘీఅఎ )రైతులు ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి వారిచే పంట ధృవీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు పాసుబుక్ ని తీసుకొని మీసేవ కేంద్రం లో సమర్పించి పంటల బీమా ప్రీమియం అమౌంట్ ను పే చేయాలన్నారు. రైతులు సాగు చేసిన పంటలకే పంటల బీమా ప్రీమియం చెల్లించి పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కూడా చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఫసల్ బీమా పథకం పంట నమోదు తో లింకు చేయబడినది. పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కాకపోతే ఫసల్ బీమా పథకం వర్తించదు అని రైతులు గమనించాలి అని తెలిపారు. అనంతరం క్షేత్ర సందర్శన లో భాగంగా ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ యామిని లత రెడ్డి మాట్లాడుతూ అరటి పొలానికి మొక్కకు కావాల్సిన పోషకాల కోసం జీవామృతం తయారీ అక్కడే డెమోగా చేసి రైతులకు చూపించడం జరిగింది ఈ జీవామృతం తయారీ విధానం 200 లీటర్ల డ్రమ్ము తీసుకు 10 లీటర్ల మూత్రం, 10 కేజీల పేడ,రెండు కేజీల పప్పు దినుసుల పిండి,నల్లబెల్లం గుప్పెడు పుట్ట మట్టి కలిపి ఉదయం సాయంత్రం కర్ర సహాయంతో తిప్పాలి వారం రోజులకు తవారవుతాది వాటిని మన పొలానికి పారించవచ్చు పది శాతం నీటిలో కలుపుకొని పిచ్చికారి చేయవచ్చు అన్ని రకాల పంటలకు మొక్కకు కావలసిన అన్ని రకాల పోషకాల కోసం ఉపయోగపడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ యామిని లత, , రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు హాజరు కావడం జరిగింది.

# అయ్యప్ప స్వామి దేవాలయ 19వ వార్షికోత్సవ వేడుకల్లో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

- కమలాపురం రైల్వే స్టేషన్‌లో కోవిడ్‌కు ముందు ఉన్నరైలు స్టాపింగ్‌ల పునరుద్ధరణకు కృషి చేస్తా --
- ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి





కమలాపురం,కదిలించే వార్త జులై 21కమలాపురం పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 19వ వార్షికోత్సవ వేడుకల్లో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.అనంతరం కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కోవిడ్‌కు ముందు కమలాపురం రైల్వే స్టేషన్‌లో ఉన్న అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపింగ్‌లను తిరిగి పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే కేంద్ర రైల్వే మంత్రిని కలిసి ప్రజల డిమాండ్లను మరోసారి ఆయన దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.లికోవిడ్‌కు ముందు ఉన్న రైలు స్టాపింగ్‌ల పునరుద్ధరణ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రజల ఆకాంక్ష మేరకు మరోసారి ఈ సమస్యను బలంగా ప్రస్తావించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.లిరైలు స్టాపింగ్‌లు పునరుద్ధరించే వరకు తన ప్రయత్నాలు కొనసాగుతాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించే స్థాయిలో పోరాటం చేస్తానని తెలిపారు. అవసరం ఏర్పడితే ప్రజలతో కలిసి రైల్ రోకో కార్యక్రమంలో కూడా పాల్గొనడానికి వెనుకాడనని సాధన కమిటీకి ప్రత్యేక హామీ ఇచ్చారు.లి"చిత్తశుద్ధితో పనిచేసి కమలాపురం ప్రజల సమస్య పరిష్కారం అయ్యే వరకు నా వంతు కృషి చేస్తాను. మీ అందరికీ నా పూర్తి సహకారం ఉంటుంది" అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళా డిగ్రీ కళాశాల లో మాదక ద్రవ్యాలు మత్తు వ్యసనాలపై అవగాహన






పులివెందుల కదిలించే వార్త జులై 21

మహిళా డిగ్రీ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్ అండ్ టూ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షత వహించి మాదకద్రవ్యాల వాడకం యువత ఆరోగ్యాన్ని భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమని,మెదడు నాడీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపి మానసిక శారీరక రుగ్మతలకు మరియు అకాల మరణాలకు దారితీస్తాయని తెలియజేశారు.పోలీస్ డిపార్ట్మెంట్ లోని మల్లికార్జున మాదక ద్రవ్యాల వల్ల ఆరోగ్య సమస్యలు సామాజిక ఆర్థిక సమస్యలు వస్తాయని పిల్లలలో మాదకద్రవ్యాల నివారణలొ తల్లిదండ్రుల పాత్ర కీలకమని తెలియజేశారు.వ్యసనానికి లోనైన వారికి సహాయ కేంద్రాలు పునరావాస కేంద్రాలు సహాయం చేస్తాయని తెలియజేశారు. కానిస్టేబుల్ నర్మదా మాట్లాడుతూ మాదకద్రవ్యాలలో వివిధ రకాలు ఉన్నాయని అవి నల్లమందు,మార్ఫిన్,హెరాయిన్, గంజాయి వంటివి నల్ల బజారులో అందుబాటులో ఉండి విద్యార్థులను సమస్తము కోల్పోయేలా చేస్తున్నాయని వీటికి బానిసలైన వారు ఎంతటి ఆకృత్యానికైనా పాల్పడతారని తెలియజేశారు. మత్తు అనేది ఒక మాయ అది మనిషిని మరియు అతని ఆలోచనలను పూర్తిగా బానిసగా మార్చేస్తుంది కనుక సే నో టు డ్రగ్స్ అనే నిదాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు. శ్రీనిత శ్రీనివాసులు రెడ్డి శివరామిరెడ్డి ఓబుల్ రెడ్డి విజయలక్ష్మి రాధిక వాణి హేమలత ప్రవల్లిక లిఖిత మస్తాన్ బి ప్రభావతి మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్--2026 అవార్డులతో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థినులు

- రాష్ట్రస్థాయి గుర్తింపు.. రూ.20 వేల నగదు బహుమతి, మెడల్, ప్రశంసాపత్రం అందజేత



వేంపల్లె (కదిలించే వార్త)జూలై 21:

వేంపల్లె లోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థినులు జూటూరు రజిత, కె. షైనీ రోషిణి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "షైనింగ్ స్టార్స్--2026" కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అవార్డులు అందుకుని పాఠశాలకు మరోసారి గర్వకారణంగా నిలిచారు.2025--26 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు కడప జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకోరి, ఐఏఎస్ అధ్యక్షతన ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు మెడల్, ప్రశంసాపత్రంతో పాటు రూ.20 వేల నగదు బహుమతి అందజేశారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా విద్యాశాఖాధికారి, సమగ్ర శిక్ష ఏపీసీ, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.శ్రీ చైతన్య హై స్కూల్ తరఫున కరెస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, బి. చైతన్య రెడ్డి పాల్గొని విజేతలను అభినందించారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన బోధన ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.మేనేజింగ్ డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, బి. చైతన్య రెడ్డి విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి రాష్ట్రానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు విజేతలను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# గండి వీరాంజనేయస్వామి నిత్యాన్నదాన పథకానికి భక్తుల విరాళాలు

- రూ.30,266 నగదు విరాళం అందజేత.. ప్రత్యేక దర్శనం కల్పించిన ఆలయ అధికారులు



గండి (కదిలించే వార్త)జూలై 21:శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం, గండి క్షేత్రంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తులు ఉదారంగా విరాళాలు అందజేశారు.ఆలంకానపల్లి (కడప) వాస్తవ్యులు పుట్లూరు సుధాకర్, ఆయన ధర్మపత్ని వాసవి, పిల్లలు దేవాన్ష్ హరిహరన్, శ్రీ వైష్ణవి, లితిక్ష తరఫున రూ.20,150 నగదు విరాళాన్ని సమర్పించారు.అలాగే దేవరాజుపల్లి వాస్తవ్యులు కె. అయ్యవారు రెడ్డి, ఆయన ధర్మపత్ని శ్రీలత, కుమారుడు నితీష్ రెడ్డి తరఫున రూ.10,116 నగదు విరాళాన్ని నిత్యాన్నదాన పథకానికి అందజేశారు.మొత్తం రూ.30,266 విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి సి. విశ్వనాథ్, ఆలయ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, ప్రధాన అర్చకులు వి. కేసరిస్వామి చేతుల మీదుగా స్వీకరించారు.ఈ సందర్భంగా దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేసి ఆలయ అధికారులు ఘనంగా సత్కరించారు. నిత్యాన్నదాన పథకానికి భక్తులు ఇలాంటి సేవా సహకారం అందించడం అభినందనీయమని ఆలయ అధికారులు తెలిపారు.

# పీజీఆర్ఎస్ సేవలపై క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇవ్వండి

- ప్రభుత్వ డిజిటల్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపీడీఓ కుళాయమ్మ



వేంపల్లె (కదిలించే వార్త) జూలై 21:

ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు సేకరించేందుకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వేంపల్లె ఎంపీడీఓ కుళాయమ్మ కోరారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ, పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేసి సేవలు పొందిన ప్రజలు తమ మొబైల్ ఫోన్‌తో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, అందిన సేవలపై తమ అభిప్రాయాలు, సూచనలు నమోదు చేయవచ్చని తెలిపారు.ప్రజల స్పందన ఆధారంగా ఫిర్యాదుల పరిష్కార విధానంలో మరింత మెరుగుదల తీసుకురావడంతో పాటు పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడమే ఈ డిజిటల్ విధానం ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ వినూత్న సదుపాయాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకుని, సేవల నాణ్యతను మెరుగుపరచడంలో భాగస్వాములు కావాలని ఎంపీడీఓ కుళాయమ్మ విజ్ఞప్తి చేశారు.

# నీట్ అక్రమాలపై సీపీఐ నిరసన

- కళ్లకు గంతలు కట్టుకొని వేంపల్లిలో ఆందోళన.. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్




వేంపల్లె( కదిలించే వార్త)జూలై 21:

నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన "చలో పార్లమెంట్" కార్యక్రమంలో విద్యార్థులపై జరిగినట్లు ఆరోపణలు ఉన్న లాఠీచార్జీని ఖండిస్తూ మంగళవారం వేంపల్లిలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలపై విద్యార్థుల్లో విశ్వాసం దెబ్బతింటోందని అన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత తీసుకురావాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పనితీరుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల శాంతియుత ఆందోళనల పట్ల ప్రభుత్వం చర్చల ద్వారా స్పందించాల్సిందిపోయి, బలప్రయోగానికి దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. నీట్ పరీక్షల నిర్వహణలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపి, పారదర్శకమైన జాతీయ పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.విద్యను కార్పొరేట్ వ్యాపారంగా మార్చే విధానాలను విరమించి, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించే ప్రజానుకూల విద్యా విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సీపీఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువతతో కలిసి ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ వేముల మండల కార్యదర్శి ఎస్. చాంద్ బాషా, వేంపల్లి నాయకులు జకరయ్య, అంజనప్ప, షరీఫ్, బాదుల్లా, అలీ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలను సందర్శించిన ఏపీసీ అనురాధ

- అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా



వేంపల్లె (కదిలించే వార్త0 జూలై 21:

వేంపల్లె లోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ప్లస్ పాఠశాలను సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ సందర్శించారు. పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనులు ఎంతవరకు పూర్తయ్యాయనే అంశంపై ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు చెరుకూరు శ్రీనివాస్ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిర్మాణ పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ గురివిరెడ్డి, సంబంధిత ఏఈలు, ఎంఈఓ-1 వెంకటరామిరెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన - కడప నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్



కడప, జూలై 21 కదిలించే వార్త

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను మంగళవారం కడప నగర కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కార్యకర్తలతో కలిసి ఖర్గే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ, మల్లికార్జున ఖర్గే గారు జూలై 21, 1942న కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లాలో ఒక సాధారణ దళిత కుటుంబంలో జన్మించారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే సామాజిక సేవ పట్ల ఆసక్తి కనబరిచిన ఆయన, కార్మిక నాయకుడిగా, న్యాయవాదిగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత రాజకీయ నాయకుల్లో ఒకరిగా నిలిచారని కొనియాడారు.కష్టపడి పనిచేస్తే సాధారణ కుటుంబం నుండి కూడా దేశ అత్యున్నత పదవులను అధిరోహించవచ్చని ఖర్గే రాజకీయ ప్రస్థానం నిరూపించిందని, ఆయన యువతకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఆదర్శప్రాయమైన నాయకుడని సయ్యద్ గౌస్ పీర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కడప నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంజన్ కుమార్, సౌదాగర్ సాదిక్, డివిజన్ ఇన్‌చార్జీలు మహబూబ్ బాషా, సిద్దిక్, షేక్ కరిముల్లా, సర్దార్ భాషా, ఖాజా పీర్, మురాద్ భాషా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు.



కడప జూలై 21 కదిలించే వార్త జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి ఆదేశాల మేరకు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను మంగళవారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కడప అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త బండి జకరయ్య అధ్యక్షత వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి జకరయ్య మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా ఎమ్మెల్యే, మంత్రి, కర్ణాటకలో ప్రతిపక్ష నాయకుడు, లోక్‌సభ సభ్యుడు, కేంద్ర మంత్రిగా సేవలందించి, ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా మరియు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు.కార్యక్రమంలో కేకేసి జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, పెండ్లిమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహబూబ్ బాషా, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కమల్ బాషా, రఫిఖ్ ఖాన్,మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు మంచాల అవినాష్, డిసిసి కార్యదర్శి సమీవుల్లా ఖాన్, డిసిసి ప్రధాన కార్యదర్శులు పాల్ సుధాకర్, షామీర్ హుస్సేన్, జహూర్, జాబిర్ అలీ, హమీద్ పాల్గొన్నారు.

## ఎర్రచందనం ఒక చెట్టు మిమ్మల్ని కోటీశ్వరులను చేస్తుంది. - సిఎండి సనా నారాయణ రెడ్డి




కడప జూలై 21 కదిలించే వార్త ప్రాజెక్టులో పెట్టుబడులు పెట్టడం ద్వారా భవిష్యత్తుకు భరోసా లభించడమే కాకుండా ఎర్రచందనం ఒక చెట్టును మిమ్మల్ని కోటేశ్వరులుగా మారగలరన్న విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని నవ్య సాయి ప్రాజెక్ట్ సీఎండీ సన నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా కడప నగరంలోని ఎస్ హెచ్ ఫంక్షన్ హాల్ లో నవ్య సాయి ప్రాజెక్ట్ అవగాహన సదస్సు పై ప్రాజెక్టు పరిధిలోని పెట్టుబడులు పెట్టిన దాదాపు 500 మందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నవ్య సాయి ప్రాజెక్ట్ సిఎండి సనా నారాయణరెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల కిందట తాను ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ప్రస్తుత నవ్యసాయి స్థితిగతులను పరిశీలిస్తే పూర్తిగా మార్పు చెందడం జరిగిందన్నారు. శ్రీనివాస్, శివనాయక్, ఇనాయతుల్లా తదితరులు ఈ ప్రాజెక్టును పెద్ద స్థాయిలో డెవలప్ చేసి తీరు ప్రశంసనీయమన్నారు. ఎర్రచందనం సాగుతో ముందుకు వెళుతున్న ఈ కంపెనీ రాబోయే కాలంలో తన కస్టమర్ల కలలను సాకారం చేసే దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేసి ఏడు సంవత్సరాలు కాగా, రాబోయే ఎనిమిదేళ్లలో గొప్ప పెట్టుబడులు చేతికి అందలవన్నారు. అంతేకాకుండా ఈ సంస్థ ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమ మారడం తధ్యమన్నారు. రాబోయే కాలంలో దేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఈ ప్రాజెక్టు విస్తరించగలదన్నారు. వందశాతం పెట్టుబడులకు భరోసా, సెక్యూరిటీ, లీగల్‌గా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తీసుకున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. నమ్మకానికి ప్రతిరూపమైన నవ్యసాయి ప్రాజెక్టు నిలువగలదని ఆయన వివరించారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవ్యసాయి ప్రాజెక్టు ప్రతినిధులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## చింతారంపల్లిలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం - ఎస్ ఐ తిరుపాల్ నాయక్



వేంపల్లె (కదిలించే వార్త)జూలై 21: వేంపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతారంపల్లి గ్రామంలో మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె ఎస్ఐ తిరుపాల్ నాయక్‌తో కలిసి పోలీసు అధికారులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.మహిళలపై వేధింపులు, గృహ హింస, మోసపూరిత ఫోన్ కాల్స్, నకిలీ లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ తెలియజేయరాదని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో 112 ఎమర్జెన్సీ సేవలను వినియోగించుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు.గ్రామ ప్రజలు పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పోలీసులు పేర్కొన్నారు.

# జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జ్ సిగ్గుచేటు

### నీట్ పరీక్ష పత్రం లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### -- విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్




కడప జులై. 21 కదిలించే వార్త ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్ష పత్రం లీకేజీ ఘటనపై న్యాయమైన విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎఐఎస్బి కన్వీనర్ జయవర్ధన్, పీఎస్యూ రాష్ట్ర కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుమంత్,పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు ఏఐబిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూవారు మాట్లాడుతూ, దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న నేపథ్యంలో నీట్ పరీక్ష పత్రం లీకేజీ వంటి ఘటనలు విద్యా వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు.అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని, విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని, శాంతియుత నిరసనలపై పోలీసు దమనకాండను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, విజయ్, అఖిల్, శ్రీకాంత్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై వరుసగా దాడులు వేధింపులు హత్యలు అత్యాచార ఘటనలపై నిరసన

### - వైయస్సార్ సిపి మహిళలు




కడప జూలై 21 కదిలించే వార్త

మహిళలపై వరుసగా జరుగుతున్న దాడులు, వేధింపులు, హత్యలు, అత్యాచార ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ నేతలు, మహిళా ప్రతినిధులు మండిపడ్డారు.ఆంధ్ర రాష్ట్రంలో మహిళల పట్ల జరుగుతున్నఘటనలపై వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు టీపీ వెంకటసుబ్బమ్మ, నగర మహిళా విభాగం అధ్యక్షురాలు బండి దీప్తి రెడ్డి ల ఆధ్వర్యంలో కడపలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దగల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం 'నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై వరుసగా జరుగుతున్న దాడులు, వేధింపులు, హత్యలు, అత్యాచార ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. గుంటూరు, బద్వేల్‌లో జరిగిన ఘటనలు రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.మహిళలపై ఇలాంటి దారుణాలు జరుగుతున్నా కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దురదృష్టకరమని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే కేసులుం న్యాయం కోరితే వేధింపులుంఅనే పరిస్థితి రాష్ట్రంలో నెలకొనడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని, సామాన్య ప్రజలకు భద్రత లేదని, ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహిళలను గౌరవించాల్సిన పాలకులు వారిపట్ల చిన్నచూపు చూస్తున్నారని, మహిళల భద్రతను రాజకీయాలకు అతీతంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో మహిళలు నిర్భయంగా జీవించే పరిస్థితులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజాద్‌బాష, సీఈసీ సభ్యులు సురేష్ బాబు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధ, మాజీ మేయర్ పాక సురేష్, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డితోపాటు ఇతర నేతలు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు....

### == ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్...



కడప జిల్లా 21 కదిలించే వార్త

రెవల్యూషనరీ విద్యార్థి సంఘం ( ఆర్ ఎస్ యు) 13వ ఉమ్మడి చిత్తూరు జిల్లా మహాసభ సందర్భంగా తిరుపతి నగరంలోని స్థానిక గాం ఐటిఐ లో ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయి అధ్యక్షతన వహించగా కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు నాయకత్వాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా పరిరక్షణకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ యాజమాన్యానికి కొమ్ముగాస్తున్నారని ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా అనుమతులు ఇస్తున్నారని వారు తెలిపారు. విద్యాశాఖ పూర్తిగా అవినీతిమయమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఏటువంటి అనుమతులు లేకపోయినా చర్యలు తీసుకున్న పరిస్థితి రాష్ట్రంలో లేదని దీని ప్రధాన కారణము అధికారులు అవినీతి సొమ్ముకు కక్కుర్తి పడడమే అని వారు తెలిపారు దీని కారణంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా కళాశాలలు ఏర్పాటు చేశారని లక్షల రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటున్నారని ఇది సరిపోదన్నట్టు కార్పొరేట్ విద్యాసంస్థలు బుక్స్ రూపంలో వేల కి వేలు వసూలు చేస్తున్నారని ప్రభుత్వము ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థలను పరిశీలనకు పంపాలని అప్పుడు అనేక సమస్యలు విద్యార్థుల ఇబ్బందులు అక్కడ సౌకర్యాలు అన్నీ కూడా బయటకు వస్తాయని ఈ కార్పొరేషన్ విద్యాసంస్థల మోసము బయటపడుతుందని వారు ప్రభుత్వాన్ని సూచించారు లేకుంటే ఆర్.ఎస్.యు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తావని హెచ్చరించారు. అలాగే యూనివర్సిటీలలో రాజకీయ పార్టీలసమావేశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వము విదేశీ యూనివర్సిటీలు అనుమతి రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు కిరణ్. ఆదినారాయణ. ప్రవీణ్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్ బీట్

### - క్రైమ్ ప్రోన్ ప్రాంతాల్లో సీఐ ఆదేశాల మేరకు విస్తృత తనిఖీలు





వేంపల్లె (కదిలించే వార్త)జులై 21:వేంపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) టీ. నరసింహులు ఆదేశాల మేరకు నేరాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం వేంపల్లె పోలీసు సిబ్బంది డ్రోన్ బీట్ నిర్వహించారు.చింతారంపల్లి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరిసరాలు, శ్రీరామ్ నగర్, ప్రభుత్వ పాఠశాలల ఆవరణలు, పాత గండి రోడ్డు ప్రాంతంతో పాటు ఇతర క్రైమ్ ప్రోన్ ప్రాంతాల్లో డ్రోన్ సహాయంతో నిఘా నిర్వహించారు.ఈ సందర్భంగా జూదం, మట్కా, బహిరంగ మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారాన్ని గుర్తించి అరికట్టే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమ పరిసరాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని వేంపల్లె సీఐ విజ్ఞప్తి చేశారు. ఇటువంటి డ్రోన్ బీట్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు వెల్లడించారు.

# శిశు మరణాలు జరగకుండా చూడాలి


### - జిల్లాస్థాయి శిశు మరణాల సమీక్ష సమావేశంలో



తిరుపతి కదిలించే వార్త 21 జూలై

తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిశు మరణాల సమీక్ష సమావేశము నిర్వహించడం జరిగినది. ఆ మీటింగులో జిల్లావ్యాప్తంగా జూన్ నెలలో జరిగిన ఆరు శిశు మరణాలపై సమీక్ష నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాతాశిశు మరణములు జరిగిన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులనుండి మరియు చికిత్స అందించిన ఆసుపత్రుల డాక్టర్ల నుండి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వారికి అందించిన సేవలను గురించి సమీక్షించారు. డిఎంహెచ్వో మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భవతులు, బాలింతలు,చిన్నపిల్లలను క్రమం తప్పకుండా సందర్శించి వారికి అన్ని రకాల ఆరోగ్య సేవలు, సూచనలు, సలహాలు సకాలంలో అందించాలని, బాల్యవివాహాలు జరగకుండా చూడాలని, బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరాల ఎడం పాటించేటట్లు దంపతులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించినారు.సదర్ మీటింగునకు డీ సి హెచ్ ఎస్ డాక్టర్ ఆనందమూర్తి,గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, రుయా హాస్పిటల్ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల పీడియేట్రీషియన్లు, గైనకాలజిస్ట్ డాక్టర్లు, కమిటీ సభ్యులు,డి పి హెచ్ ఎన్ ఓ మంజుల, , దామినేడు, భాకరాపేట, రైల్వే కోడూరు, బాలాయపల్లి, మధురానగర్,ఎంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారుల, సూపర్వైజర్లు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-203



గురుభక్త్యా లభేద్విద్యాం విద్యయా లభతే యశః ।
యశసా లభతే మానం మానేన సుఖమశ్నుతే ॥

తాత్పర్యం.

గురువు జీవితానికి మార్గదర్శి.గురువుపట్ల భక్తి, వినయం విద్యను సార్థకం చేస్తాయి.విద్యతో జ్ఞానం వస్తుంది.జ్ఞానంతో గౌరవం లభిస్తుంది.గురువు బోధించిన విలువలు జీవితాంతం తోడుంటాయి.గురువును గౌరవించడం అంటే జ్ఞానాన్ని గౌరవించినట్లే.గురు ఆశీస్సులు విజయానికి పునాది.

గురుభక్తి వ్యక్తిత్వాన్ని ప్రకాశింపజేస్తుంది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# వారంలో లోపాలు సరిదిద్దాలి..

**- : బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ లో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి..**

**- : స్వచ్ఛంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి.. నిర్లక్ష్యం ఉండరాదు..**

**- : ఆం.ప్ర రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్..**



అనంతపురం, కదిలించే వార్త, జులై 21 :

– జిల్లా సర్వజన ఆస్పత్రిలో బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్, శానిటేషన్ లో నెలకొన్న లోపాలను వారం రోజుల్లోపు సవరించుకోవాలని ఆం.ప్ర రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిజిహెచ్ ఆస్పత్రిలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిపి రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు భవాని రవికుమార్, పర్వీన్ బాను, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.మల్లేశ్వరి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిజిహెచ్ లో బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ నిర్వహణ, శానిటేషన్ విషయంపై సూపరింటెండెంట్, హెచ్వోడీలు, ఆసుపత్రి సిబ్బంది, ఏజెన్సీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని దిశా నిర్దేశం చేస్తూ పలు ఆదేశాలు జారీ చేశారు.– ఈ సందర్భంగా రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ జిజిహెచ్ లో బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ నిర్వహణలో నెలకొన్న ఆందోళనకర విషయాలు, వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమంను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్నారని, ఇందులో దేశంలోనే రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు జరగాలని, అన్ని శాఖల్లోనూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు ఖచ్చితంగా చేయాలన్నారు. ప్రతినెలా ఒక థీమ్ తో ఈ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అయితే స్వచ్ఛత విషయంలో లోపాలు కనబడుతున్నాయని, సోషల్ మీడియా ద్వారా మా దృష్టికి వచ్చిన లోపాల విషయమై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ద్వారా నివేదికను తీసుకోవడం జరిగిందని, బయో మెడికల్ వేస్ట్ సెగ్రిగేషన్ సరిగా జరగడం లేదని, 4 కలర్స్ బిన్స్ ఏర్పాటు చేయడం లేదని, ఇతర ఆర్గానిక్, డ్రైవేస్ట్ కు సరైన స్టోరేజ్ ఫెసిలిటీ లేదని, సర్వవలెన్సు సరిగా లేదని, బయో హజార్డ్ సైనేజస్ లేదని, ఇలా అన్ని రకాల లోపాలకు సంబంధించి ఒక నివేదిక ద్వారా బయటపడిందన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని, లోపాలు ఉండరాదన్నారు. బయో మెడికల్ వేస్ట్ కలెక్షన్, డిస్పోజల్ కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. డిస్పోజల్ పద్ధతి ప్రకారం సక్రమంగా జరగాలని, శ్రీవెన్ ఎన్విరాన్ టెక్నాలజీస్ ఏజెన్సీ వారు ప్రాపర్ గా కలెక్షన్, డిస్పోజల్ చేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. మీరు బయో మెడికల్ వేస్ట్ కలెక్ట్ చేసేటప్పుడు సెగ్రిగేషన్ పాటిస్తున్నారా, సెగ్రిగేషన్ లేకుండా ఎలా కలెక్ట్ చేస్తున్నారు అని ప్రశ్నించి.. ఏజెన్సీలు సక్రమంగా అప్పజెప్పిన బాధ్యతను నిర్వహించాలని, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఏజెన్సీలు కూడా ఇందుకు బాధ్యతగా ఉండాలన్నారు. ప్రతి అంశం కూడా వారం రోజుల్లోపు సరిదిద్దాలని, ఈ వారం రోజుల్లోపు మరోక టీంని కూడా తనిఖీ కోసం పంపిస్తామన్నారు. ఎక్కడ చిన్న అంశంలో కూడా లోపం కనిపించరాదన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఏజెన్సీ వారు బయో మెడికల్ వేస్ట్ తరలింపు కోసం చిన్న వాహనం పెట్టారని తెలపగా, ఏజెన్సీ వారు వాహనం మార్చాలని, మొదటి ప్రాధాన్యత జిజిహెచ్ కి ఇవ్వాలని, అన్ని రకాలుగా పరిశుభ్రంగా ఉంచాలని, పెద్ద వాహనం ఏర్పాటు చేయాలని, నిర్ణీత సమయం ఏర్పాటు చేసుకొని అదే సమయానికి రోజు వచ్చి వేస్ట్ తరలింపు చేయాలని, ఖచ్చితంగా టైం షెడ్యూల్ ఉండాలని, నిబంధన ప్రకారం డిస్పోజల్ జరగాలని ఆదేశించారు. జిజిహెచ్ వారు సెగ్రిగేషన్ చేయాలని, కలర్ కోడింగ్ సిస్టం తప్పనిసరిగా పాటించాలని, అన్ సెగ్రిగేటెడ్ వేస్ట్ అప్పగించరాదని, సెగ్రిగేట్ చేసిన వేస్ట్ ఏజెన్సీకి ఇవ్వాలన్నారు. ఆస్పత్రిలో సెగ్రిగేషన్ కోసం సపరేట్ ట్రాలీలు ఏర్పాటు చేయాలని, ఆస్పత్రి గురించి ప్రతికూల వార్తలు రాకుండా పనితీరు ఉండాలన్నారు.– జిజిహెచ్ లో శానిటేషన్ ఏజెన్సీ (పద్మావతి హాస్పిటాలిటి ఫెసిలిటీ అండ్ మేనేజ్మెంట్ సర్వీసెస్) వారు చేయాల్సిన బాధ్యతలను సక్రమంగా చేయాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం అంటే తమాషాగా ఉందా.. ఎలాంటి తమాషాలు చేయొద్దని.. ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెడతామని.. వీల్ చైర్ లలో బయో మెడికల్ వేస్ట్ తరలిస్తారా అంటూ ఏజెన్సీ వారిని ప్రశ్నించారు. ఈ విషయమై మంత్రి సత్య కుమార్ యాదవ్ తో మాట్లాడుతామన్నారు. వచ్చే గురువారం రోజు ఏజెన్సీ హెడ్ విజయవాడలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో తమను వచ్చి కలవాలన్నారు. ఆస్పత్రిలో వార్డు స్థాయిలో వేర్వేరు బిన్స్ పెట్టుకోవాలని, ఫోర్ బిన్ సిస్టం కలర్ కోడింగ్ తో సెన్సిటైజ్ చేయాలని, ఆయా విభాగాల్లో వేస్ట్ పై అవగాహన పెంచాలని ఆదేశించారు.– ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఆర్ఎంఓ హేమలత, ఆయా విభాగాల హెచ్ఓడీలు, డా.ఆత్మరామ్, డా.భీమసేనచారి, డా.రాజేష్, సుభాష్ చంద్రబోస్, ఏజెన్సీల నిర్వాహకులు అశోక్, హరిప్రసాద్, ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ అదానీ 20 ఏళ్లకే కోటీశ్వరుడు ఎలా అయ్యారు? ఇంత ఎదగడానికి కారణం ఆ వ్యాపారమే..!

భారత ప్రభుత్వం సరళమైన దిగుమతి విధానాలను సద్వినియోగం చేసుకుంటూ, అదానీ చిన్న పరిశ్రమల కోసం ముడి పదార్థాలను దిగుమతి చేసుకోవడం ప్రారంభించారు. ఈ అనుభవం ఆధారంగా ఆయన 1988లో అదానీ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ప్రస్తుతం అదానీ ఎంటర్‌ప్రైజెస్)ను స్థాపించారు. ప్రారంభంలో.. గౌతమ్ అదానీ ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ప్రస్తుతం ఆయన నికర ఆస్తి విలువ 90.3 బిలియన్ డాలర్లు. అంటే సుమారుగా రూ.8.68 లక్షల కోట్లు. ఆయన అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్. ఈ గ్రూప్ వ్యాపారాలు ఓడరేవులు, పునరుత్పాదక ఇంధనంతో సహా పలు రంగాలలో విస్తరించి ఉన్నాయి. అయితే, అదానీ కేవలం 20 ఏళ్ల వయసులోనే కోటీశ్వరుడు అయ్యారని మీకు తెలుసా? అంత చిన్న వయసులోనే ఆయన్ను కోటీశ్వరుడిని చేసిన ఆయన మొదటి వ్యాపారం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

మీరు మీ కెరీర్‌ను ఎలా ప్రారంభించారు?

గౌతమ్ అదానీ 48 సంవత్సరాల క్రితం 1978లో ముంబైలో వజ్రాలను వేరుచేసే వ్యక్తిగా తన వృత్తిని ప్రారంభించారు. మీడియా నివేదికల ప్రకారం, ఆయన ఆ తర్వాత విజయవంతమైన వజ్రాల బ్రోకరేజ్ వ్యాపారాన్ని ప్రారంభించి, 20 ఏళ్ల వయస్సులోనే (1982 నాటికి) కోటీశ్వరులయ్యారు.

# సి పి ఆర్ రోజు సందర్భంగా పోలీసు సిబ్బందికి సీపీఆర్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం.

**- అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే సీపీఆర్ విధానంపై వైద్య నిపుణుల అవగాహన.**

**- వైద్య నిపుణులు పోలీసు సిబ్బందికి ప్రాక్టికల్ డెమోతో శిక్షణ.**


తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 21 జూలై


తిరుపతి జిల్లా కార్యాలయంలో ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జూ= జూ సందర్భంగా మంగళవారం ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు అధికారులు, సిబ్బందికి కార్డియో పల్మనరీ రీససిటేషన్ సిపిఆర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రమాదాలు, గుండెపోటు, శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమానికి ఎస్‌వీఆర్‌ఆర్‌జీజీహెచ్ రూయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనోహర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఉ పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున, పీడియాట్రిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సింధూర, పీడియాట్రిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యోగేష్, పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వి. నాగ దుర్గాదేవి, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొని సీపీఆర్ నిర్వహించే సరైన విధానం, ఛాతిపై ఒత్తిడి, కృత్రిమ శ్వాస . అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు.పోలీసు విధుల్లో రోడ్డు ప్రమాదాలు, ప్రజా సమూహాలు, అత్యవసర సంఘటనలు తరచుగా ఎదురవుతుంటాయని, అటువంటి సందర్భాల్లో సీపీఆర్‌పై అవగాహన, నైపుణ్యం ఉంటే ప్రాణాలను రక్షించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించగలరని వైద్య నిపుణులు తెలిపారు.



ప్రతి పోలీసు సిబ్బంది ఈ ప్రాణరక్షక నైపుణ్యాన్ని అలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు, శ్రీనివాసులు పరిపాలన, శ్రీనివాసరావుసాయుధ దళం వారు పాల్గొన్నారు.పోలీసు సిబ్బంది సీపీఆర్ విధానాన్ని ప్రాక్టికల్‌గా అభ్యసించి, అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించేందుకు అవసరమైన సూచనలు స్వీకరించారు.

# అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎంపి అవినాష్ రెడ్డి.





కమలాపురం కదిలించే వార్త జూలై 21

కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 19 వ వార్షికోత్సవానికి నిర్వాహకులు నరసింహారెడ్డి ఆహ్వానం మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి విచ్చేశారు. ఆయనను అయ్యప్ప స్వామి దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఎంపీ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎంపి అవినాష్ రెడ్డి ని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, మహిళ, తదితరులు పాల్గొన్నారు.

# రైలు నిలుపుదల సాధన కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం

**...... ఎంపీ కి వినతి పత్రం అందజేసిన రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు**


**.....ప్రజల సమస్య పరిష్కారం అయ్యే వరకు నా వంతు కృషి చేస్తాను.**

**.....కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**




కమలాపురం కదిలించే వార్త జులై 21

కమలాపురం నగర పంచాయతీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 19వ వార్షికోత్సవ వేడుకల్లో కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కోవిడ్ కు ముందు కమలాపురం రైల్వే స్టేషన్ లో ఉన్న అన్ని ఎక్స్ప్రెస్ రైళ్ల స్టాపింగ్లను తిరిగి పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే కేంద్ర రైల్వే మంత్రిని కలిసి ప్రజల డిమాండ్లను మరోసారి ఆయన దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కోవిడ్ కు ముందు ఉన్న రైలు స్టాపింగ్ ల పునరుద్ధరణ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రజల ఆకాంక్ష మేరకు మరోసారి ఈ సమస్యను బలంగా ప్రస్తావించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. రైలు స్థాపింగ్లు పునరుద్ధరించే వరకు తన ప్రయత్నాలు కొనసాగుతాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించే స్థాయిలో పోరాటం చేస్తానని తెలిపారు. అవసరం ఏర్పడితే ప్రజలతో కలిసి రైల్ రోకో కార్యక్రమంలో కూడా పాల్గొనడానికి వెనుకాడనని సాధన కమిటీకి ప్రత్యేక హామీ ఇచ్చారు. చిత్తశుద్ధితో పనిచేసి కమలాపురం ప్రజల సమస్య పరిష్కారం అయ్యే వరకు నా వంతు కృషి చేస్తాను. మీ అందరికీ నా పూర్తి సహాయ సహకారం ఉంటుంది అని ఎంపీ తెలిపారు. ఈ సందర్భంగా కమలాపురం రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైలు నిలుపుదల సాధన కమిటీ సభ్యులు, కమలాపురం మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులపై పోలీస్ లు లాఠీ చార్జ్ చేయడని తీవ్రంగా ఖండిస్తున్నాం

**.....ఏఐఎస్ఎఫ్, సిపిఐ**

కమలాపురం కదిలించే వార్త జులై 21

నీట్ పేపర్ వరుస లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి నాగేశ్వరావు .ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ కార్యదర్శి షేక్ సాదిక్ అన్నారుఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ వరుసగా జరుగుతున్న నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ను రద్దు చేసి పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు.దేశవ్యాప్తంగా నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్య శక్తులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ ఇంజనీర్, పర్యావరణవేత్త సోను వాంగ్చుక్ ఇరవై రోజులుగా ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీస మానవత్వం కూడా చూపకపోవడం అమానుషమన్నారు. అలాగే ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి షేక్ సాదిక్ మాట్లాడు విద్యార్థుల "చలో పార్లమెంట్" కార్యక్రమంలో లక్షలాది మంది యువత శాంతియుతంగా పాల్గొంటే, వారిని చర్చలకు ఆహ్వానించాల్సిన ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి లాఠీలతో విచక్షణారహితంగా కొట్టించడం, విద్యార్థినులని కూడా చూడకుండా ఈడ్చిపారేయడం, గొంతులు నొక్కడం, నేలకేసి పడేయడం, పిడిగుద్దులతో, బూట్లతో, బలవంతంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్య భారతదేశంలో అత్యంత సిగ్గుచేటు ఘటన అని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



